నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ

## ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,24 మార్చి 2025 8 పేజీలు


## 27న సీఎం చంద్రబాబు పోలవరం రాక



- మిగతా 2 లో..

## 31లోగా పిఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి




- మిగతా 2 లో..

# ఊరిస్తున్న పదవులు..

# ఉత్కంఠతలో కూటమి నాయకులు

### ఉమ్మడి ప.గో. జిల్లాలో 300 మందికి పైగా 3 పార్టీల నేతల ఎదురుచూపులు?

**ఏలూరు,సూర్యబ్యూరో :** రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులమూడో జాబితా భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినట్టు సమాచారం. ఈమేరకు పార్టీ పొలిట్ బ్యూరో నేతలతో,మంత్రి నారా లోకేష్‌తో,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో,బిజెపి ముఖ్య నేతలతో ప్రాథమికంగాముఖ్యమంత్రి చర్చించినట్టు తెలుస్తోంది. ఈనేపథ్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15అసెంబ్లీ నియోజక వర్గాల్లోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు దాదాపుగా 300 మందికి పైగా పదవులకోసం ఎదురుచూస్తున్నారు.ఇందులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు, అదేవిధంగా జనసేన,బిజెపి ముఖ్య నాయకులు కూడా తమకు పదవుల్లో వాటా రాకపోతుందా అని ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. అయితే అత్యంత రహస్యంగా జరుగుతున్న ఈ పదవుల పంపిణీ కార్యక్రమం ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా స్పష్టత రాలేదు. కొందరు ఎమ్మెల్యేలు జాబితాలు ఇవ్వా లేదని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా అనే ప్రకటించారు .ఆయా నియోజక వర్గాల్లోని శాసనసభ్యులు, కొందరు పార్లమెంటు సభ్యులు, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, జిల్లా ఇన్చార్జి మంత్రులు నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి తదితరులతో ఇప్పటికే మాట్లాడినట్టు తెలిసింది. ఏది ఏమైనా ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులపైనే పదవుల పందారం ఆధారపడి



- తరువాయి 2లో..

## రూ.95.44 లక్షల కుటుంబాలకు

# స్వచ్ఛమైన తాగునీరు

- రాష్ట్రంలో జల జీవన్ మిషన్ ద్వారా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర జలవనరులుశాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో మంచినీటి పథకాలను నిర్లక్ష్యంచేసి మంచినీళ్లు కూడా అందించలేకపోయారని,కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో మంచినీటి పథకాలకు పూర్వవైభవం తీసుకువచ్చి స్వచ్ఛమైన త్రాగునీరును రెండు పూటలు పుష్కలంగా అందిస్తామని మంత్రి రామానాయుడు అన్నారు.ఆదివారం యలమంచిలిమండలంకాజ(పడమర),కాజ(తూర్పు),ఊటాడ గ్రామాల్లో రూ. 2.31కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి పథకాల అభివృద్ధి పనులకు భూమిపూజలు, శిలాఫలకాలను మంత్రిరామానాయుడు ఆవిష్కరించారు.గ్రామాల్లో ప్రజలుఅడుగడుగునామంత్రికి ఘన స్వాగతం పలికారు.మంగళ హారతులను ఇచ్చి మంత్రి రామానాయుడు నుదుటన మహిళలు కుంకుమ తిలకందిద్దారు

- తరువాయి 2లో..

# రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా

- పదవి కోసం ఎప్పుడు పైరవీలు చేయలేదు
ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తే సాధారణ కార్యకర్తకు ఎంపీ టికెట్‌తో పాటు కేంద్రమంత్రిని చేసింది







**భీమవరం,మేజర్‌న్యూస్:**సామాన్య కార్యకర్తను ఎంపీగా, కేంద్ర మంత్రిగా చేయటం ద్వారా రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా ప్రారంభమైందని, తనతోపాటు జిల్లాలోని ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర మంత్రే అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఆనంద ఇన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా బిజెపి అధ్యక్షురాలు

- తరువాయి 2లో..

## ప్రముఖ గాంధేయవాది

# పసల కృష్ణభారతి అస్తమయం

- భీమవరంలో పాదాభివందనం చేసిన ప్రధాని నరేంద్ర మోడి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి (92)ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నాగోల్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో మరణించారు.పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంపట్టణానికి చెందినప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసలకృష్ణమూర్తి- అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె.జీవితాంతం గాంధేయ వాదిగా ఉంటూ,గాంధీజీ ప్రవచించిన విలువలతోనే జీవించారు.పలువిద్యాసంస్థలకునిధులు అందించారు. దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారు.గోశాలలకు భూరి విరాళాలు సమకూర్చారు.అవివాహితగా ఉన్న కృష్ణభారతికి నలుగురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు.2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరిసీతారామరాజువిగ్రహావిష్కరణ కార్యక్రమంలో కృష్ణభారతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సత్కరించారు. ఆమెకు పాదాభివందనం చేసి ఆశీస్సులు



(ఫైల్ ఫోటో)

తీసుకున్నారు.బ్రిటిష్ ప్రభుత్వంపెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్టర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలోకృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్‌లో కఠిన కారాగారవాసం విధించారు. ఈ ఘటన సౌత్

- తరువాయి 2లో..

# వాగ్దానాలు అమలు చేయని కూటమి ప్రభుత్వం

ఏలూరు,మేజర్‌న్యూస్ : నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 26వ తేదీ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా లో ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం నగర కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం పడమర వీధి ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలైనా నేటికీ వారు చేసిన వాగ్దానాలు అమలు చేసే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడ్కో ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన ఇస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు వాటి ఊసెత్తకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే టిడ్కో లబ్ధిదారులందరికీ జిల్లా నిర్మాణం పూర్తి చేసి కేటాయించాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు నగరంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. వేసకాలం కావడంతో మంచినీరు కూడా సరిగా అందక తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారని జిల్లా కేంద్రంలోనే ఈ దుస్థితి ఉండడం దారుణమన్నారు. ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాదయాత్ర బృందంలో సిపిఎం నాయకులు వైఎస్ కనకారావు, వి.వి.ఎన్ ప్రసాద్,పి ఆదిశేషు,కె.విజయలక్ష్మి,దుర్యోధన,బి.సోమయ్య,జి.శివకుమార్, జె.గోపి, ఎం.సత్య నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా

మొదటిపేజీ తరువాయి

ఐనంపూడి శ్రీదేవి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,సీనియర్ నాయకులు టీవీఎస్ వర్మ, నార్ని తాతాజీ, అల్లూరి సాయి దుర్గరాజు,కాగిత సురేంద్ర, ఈతకోట తాతాజీ, కలిదిండి వినోద్ వర్మ, పద్మావతి, పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ తన విజయానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తూ పార్టీ జెండా ను భుజాలపై మోసిన ప్రతి కార్యకర్తల కోసం విశ్రాంతి లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు. సేవ చేయాలి అంటే ప్రజాస్వామ్యంలో పదవి అతి ముఖ్యమని, రాజకీయాల్లో లక్ష్యం లేకుండా పని చేయడం అనవసరం అన్నారు. భారతీయ జనతా పార్టీలో పైరవీలకు విలువ లేదని,కులం,డబ్బు ప్రతిపాదన రాజకీయాలు బిజెపిలో సాధ్యం కాదన్నారు. అంతకుముందు బిజెపి నాయకులు మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ అభివృద్ధి తోపాటు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రీనివాస్ వర్మ చేస్తున్న కృషిని బిజెపి నాయకులు కొనియాడారు. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం తెచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు పలుమార్లు కేంద్ర మంత్రులను కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రజల స్టీల్ ప్లాంట్ సెంటిమెంటును తెలియజేసి కేంద్ర ప్రభుత్వం సుమారు 13 వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంలో కీలక పాత్ర వహించటం, నర్సాపురం పార్లమెంట్ అభివృద్ధికి దీర్ఘకాలిక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రెండున్నర దశాబ్దాలుగా ముందుకు సాగని ఆకివీడు- దిగమర్రు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు 2,400 కోట్ల రూపాయలు మంజూరు చేయించి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు సాధించడం హర్షణీయమన్నారు. పిప్పర నుండి లోసరి వరకు రోడ్డు నిర్మాణానికి సి ఆర్ ఐ ఎఫ్ నిధులు నుండి 100 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం, నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక డయాలసిస్ యూనిట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు, ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పనకు సిఎస్ఆర్ నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం, భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి 24 కోట్ల రూపాయలు మంజూరు వంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రిగా శ్రీనివాస్ వర్మ సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. కచ్చితంగా నరసాపురం పార్లమెంట్ అభివృద్ధి కి రోల్ మోడల్ గా శ్రీనివాస్ వర్మ తీర్చిదిద్దుతారని బిజెపి నాయకులు పలువురు పేర్కొన్నారు.

# 27న సీఎం చంద్రబాబు పోలవరం రాక

ఏలూరు,సూర్యబ్యూరో: ఈనెల 27వ తేదీ బుధవారం సీఎం చంద్రబాబు నాయుడు పోలవరంప్రాజెక్టును సందర్శించను న్నారు. ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం3 గంటల వరకుపోలవరం ప్రాజెక్టు సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని అమరావతి నుండి అందిన సమాచారం. ఇంకా పూర్తి అధికారిక వివరాలు వెల్లడి కావలసి ఉంది.

## సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి..

ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ : ఏలేశ్వరంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశం కోసం బ్రిటిష్ వాళ్ళ చేతిలో ఉరి తీయబడ్డారని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని పోరాటం ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఊరిస్తున్న పదవులు..ఉత్కంఠతలో కూటమి నాయకులు

మొదటిపేజీ తరువాయి

ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులు, ఆశావాహుల జాబితాను ముఖ్యమంత్రి పరిశీలించినట్టు తెలిసింది. జనసేన బిజెపి, నాయకుల పేర్లను కూడా పరిశీలించినట్టు తెలిసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ,ప్రతిమండలంలోనూ వాహులు తమకు పదవులు రాకపోతాయా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు పదవులు పంపిణీ చేసి, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మిగతా వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. కాగా మార్కెట్ యార్డ్ కమిటీల జాబితాలో చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతి పాదనలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పలు ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్థాయి నివేదిక చేరింది. తెలుగుదేశంతో పాటు బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చేరినట్టు సమాచారం. మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధమైంది. వ్యవసాయ మార్కెట్‌కమిటీలను నియమించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తును మొదలుపెట్టారు. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.

ఇప్పటికే మార్కెట్ కమిటీల నియామకాలకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటున్న అధిష్ఠానం రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీచేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసి లకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు సిద్ధమౌతున్నాయి. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు డైరెక్టర్ల పదవులు దక్కనున్నాయి. రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉండగా వీటన్నిటికీ చైర్మన్తో పాటు 15 మంది సభ్యులను ప్రభుత్వం నియమించనుంది. 50 శాతానికి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ బీసీలకు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈ విధంగా వివిధ కార్పొరేషన్ చైర్మన్ల పదవులుకూడా కూటమినేతలకు లభించనున్నాయి. ఇందులో అగ్ర భాగం తెలుగుదేశం పార్టీకే దక్కనున్నాయి. ఇక జనసేన,బిజెపి పార్టీల నాయకులకు వారి ధామాషా నిష్పత్తి ప్రకారం పదవులు లభించనున్నాయి.

# 31లోగా పిఎం ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

భీమవరం,మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమానికి నిరుద్యోగ యువత ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. దీనికి సంబంధించి విస్తృతప్రచారం నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు.పది, ఇంటర్, డిగ్రీ తరగతులు, ఐటిఐ, డిప్లమో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపికైన వారికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 550 పరిశ్రమలో వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగుల వయసు 21–24 మధ్య ఉండాలని, ఏడాదికి కుటుంబ ఆదాయం రూ.8 లక్షలు లోపు ఉండాలని తెలిపారు. రూ. 5,వేలు స్టైఫండ్ లభిస్తుందని, అలాగే ఒకే మొత్తంగా రూ.6వేలు ప్రోత్సాహకాన్ని కూడా అందజేయడం జరుగుతుందని వివరించారు. ఎంపికైన వారికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల క్రింద బీమా రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు.

# రూ.95.44 లక్షల కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు

మొదటిపేజీ తరువాయి

అందరినీ పేరుపేరున చిరునవ్వుతో పలకరించి, యోగక్షేమాలు అడిగి,గ్రామాల్లో ఏమైనాసమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జలజీవన మిషన్ ద్వారా రాష్ట్రంలో రూ 95.44 లక్షల కుటుంబాలకు కుళాయిలఏర్పాటుద్వారా స్వచ్ఛతాగునీరు అందించాల న్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,యంపిడివో యన్. ప్రేమాన్విత,డిఇ పి.శ్రీనివాస రావు,ఈవోపిఆర్డీ జక్కంశెట్టి దుర్గాప్రసాదు, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు గుబ్బల వేణుగోపాల స్వామి,పాలంకిశ్రీనివాసరావు,బుడితిజయరాజు,నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు,బోనం నాని,ఉన్నమట్ల కబర్ధి,కోడి విజయభాస్కర్,బొప్పన హరి కిషోరు,చిట్టూరి సీతారామాంజ నేయులు, అరిమిల్లి రామశ్రీనివాసు, కడలి గోపాలరావు,మాత రత్నరాజు,తాళ్ళనాగరాజు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పీతల శ్రీనివాసు,పెద్దఎత్తున గ్రామప్రజలు,టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి అస్తమయం

మొదటిపేజీ తరువాయి

బర్డోలీ తిరుగుబాటుగా పేరు పొందింది. గుజరాత్ లోని బర్డోలీలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేపట్టిన తిరుగుబాటు చర్య చరిత్ర ప్రసిద్ధమైంది. జైలు శిక్ష విధించిన సమయంలో అంజలక్ష్మి ఆరు నెలలగర్భిణి. అయినా బ్రిటిష్ ప్రభుత్వం కనికరించలేదు. జైలులోనే ఆమెకు కృష్ణ భారతి జన్మించారు. కారాగారంలో జన్మించిన శ్రీకృష్ణుణ్ణి, స్వతంత్ర భారతి ఆకాంక్షను గుర్తు చేస్తూ ఆమెకు తల్లిదండ్రులు కృష్ణ భారతి అని పేరుపెట్టారు. అన్నప్రాశన కూడా తోటి ఖైదీల సమక్షంలో జైల్లోనే జరిగింది. తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిచింది. పడమర విప్పర్రు గ్రామంలోని తమ యావదాస్తినీ స్వాతంత్ర్య పోరాటం కోసం కృష్ణమూర్తి దంపతులు త్యాగం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన గాంధీజీ పర్యటనలో కృష్ణమూర్తి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. వినోబాభావే భూదానోద్యమంలోనూ పాలుపంచుకుని స్వగ్రామంలో దళితులకు ఇళ్ల పట్టాలు ఇప్పించారు. జీవిత పర్యంతం కుష్టు వ్యాధిగ్రస్తులకు, అభాగ్యులకు సేవచేశారు. కడవరకూ గాంధేయ విలువలతో జీవించారు.

– ఎమ్మెల్యే బొలిశెట్టి సంతాపం –

తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి దుసనపూడి సోమ సుందర్ పలువురు కృష్ణ భారతి సేవలను కొనియాడారు. వారి మృతి తీరని లోటని అభివర్ణించారు. ఆమె జీవితం చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయక మని నివాళులర్పించారు.

# లయన్స్ చరిత్రలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు




**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు అధ్యక్షతన లయన్స్ జిల్లా 316 జి 19వ జిల్లా కన్వెన్షన్ క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు బాబు మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ కి 90 వేల డాలర్లకు పైగా విరాళాలు అందించామని, ఇది మన ఆంధ్ర రాష్ట్రంలోనే అత్యధికమని,మన లయన్స్ నాయకులు మరింత సేవా సంకల్పంతో సేవలందించాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ ఇంటర్నేషనల్ తృతీయ వైస్ ప్రెసిడెంట్ ఎండార్సీ వేగేశ్న విజయ్ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి మనిషి సేవతో ఎంతో తృప్తి చెందుతారని,సమాజంలోని ప్రజానీకానికి ఎన్నో రగ్మతలు ఉన్నాయని, వాటిని నిర్మూలించడంలో లయన్స్ ఇంటర్నేషనల్ అందించే సేవలు అనన్యమని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మల్టిపుల్ చైర్ పర్సన్ దామర్ల శ్రీ శాంతి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో లయన్స్ జిల్లా 316జికి మరే జిల్లా పోటీగా నిలవలేదని,ఈ జిల్లాలోని ప్రతి లయన్ సభ్యుడు శ్రద్ధాసక్తులతో సేవలందిస్తారని కొనియాడారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎండార్సీ పి.సుభాష్ బాబు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలలో లయన్స్ ఇంటర్నేషనల్ పారదర్శకంగా సేవలందిస్తున్న సంస్థగా ప్రభుత్వాలచే గుర్తింపు పొందిందన్నారు. ఈ సందర్భంగా 2025–2026 సంవత్సరానికి జరిగిన ఎన్నికలలో జిల్లా గవర్నర్‌గా ఎన్‌వివిఎస్ పాపారావు నాయుడు, ప్రథమ వైస్ గవర్నర్‌గా డాక్టర్ డి సుబ్బారావు,ద్వితీయ వైస్ గవర్నర్‌గా ఆర్.వి.ఎస్. సూర్యనారాయణ రాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పూర్వపు లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ పి.విజయభాస్కరరెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం వివిధ క్లబ్ లు చేసిన సేవా కార్యక్రమాలను ప్రదర్శిస్తూ బ్యానర్ ప్రజెంటేషన్ చేయగా పాలకొల్లు లయన్స్ క్లబ్,నర్సాపూర్ లయన్స్ క్లబ్,నిడదవోలు లయన్స్ క్లబ్‌లు వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరామ్ సురేష్, వేమా కోటేశ్వరరావు, డాక్టర్ వి.కె.పంకజాక్షన్, సిహెచ్.సత్య నారాయణమూర్తి, కె.వి.కిషోర్ కుమార్, ఎం.శ్రీహరి,వి.రమేష్ దత్తు, వి.రామారావు, ఎల్.వెంకటేశ్వర రావు,పుట్టా విజయశ్రీ, వి.మల్లి కార్జునరావుఎస్.కామేశ్వరరావు, రామలింగేశ్వరరావు, సి.పావని తదితరులు పాల్గొన్నారు.ఈ సంవత్సర కాలంలో దివంగతులు అయిన లయన్స్ మిత్రులకు నెక్రాలజీ కార్యక్రమం ద్వారా నివాళులు అర్పిస్తూ వారి సేవలు కొనియాడారు.

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కు నివాళులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** సామ్రాజవాదానికి భారత విద్యార్థి నిరుద్యోగులపై ట్రంప్ దూరంహంకారానికి వ్యతిరేకంగా యు.జి.సి ముసాయిదా డ్రాఫ్ట్ సవరణను వ్యతిరేకిస్తూ భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు పి.డి.ఎస్.యు, ఆధ్వర్యంలో స్థానిక సత్రంపాడులో గల బీసీ బాయ్స్ కళాశాల హాస్టల్లో ఆదివారం నిర్వహించారు. ముందుగా నగర అధ్యక్షుడు యశ్వంత్ అధ్యక్ష వహించగా హాస్టల్ వార్డెన్ హరినారాయణ,కాకి నాని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కాకి నానిమాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజవాదుల నుండి మాతృభూమి విముక్తి కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారు. భగత్ సింగ్,రాజుగురు, సుఖదేవ్‌లని, 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరి ముగ్గురిని క్రూరంగా ఉరితీసారన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నగర అధ్యక్షుడు వై.యశ్వంత్. హాస్టల్ కమిటీ అధ్యక్షుడు బి.హర్ష,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్లకట్టు ప్రారంభించిన జేసి రాహుల్ ,ఎమ్మెల్యే బొలిశెట్టి



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో కాలువపై ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో నిర్మించిన బల్లకట్టును ఆదివారం ఉదయం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రావిపాడు గ్రామంలో దాదాపు 40 ఏళ్లకు రహదారిగా ఉపయోగపడే కాలువపై బల్లకట్టును జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం డ్వాక్రా భవనాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్లకట్టు ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఆర్ఓ రత్నం తాడేపల్లిగూడెం ఎమ్మార్వో సునీల్, బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ నరిసే సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం పట్ల రవికుమార్ హర్షం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అంటారు కొందరు. కానీ కొందరు మహానుభావులు ఆచరణలో చూపి ప్రజా సేవ చేస్తూ ఉన్నతలగా ఉంటారు. ఆ కోవకు చెందిన వ్యక్తి పద్మ విభూషణ్ మెగాస్టార్ డా.చిరంజీవి అని పోలవరం నియోజకవర్గం జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ కొనియాడారు. ఆదివారం ఆయన సూర్య దినపత్రిక విలేకరితో మాట్లాడుతూ యూకే పార్లమెంట్ సభ మెగాస్టార్ చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించడం హర్షించదగిన విషయమని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి కేవలం సినిమా నటుడుగానే కొందరికి పరిచయం కానీ వారి చేసిన సేవలు పొందిన ప్రజలు మెగాస్టార్ చిరంజీవిని భగవంతుడిగా కొలుస్తుంటారని రవికుమార్ గుర్తు చేశారు. అనుకోని ఒక సంఘటన తన మనసును తీవ్రంగా కలిసి వేసిందని ఆ బాధనుండి పుట్టిందే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు అని అన్నారు. తదనంతరం ఐ బ్యాంక్ ఏర్పాటు చేయడం సినీ పరిశ్రమలోని నిరుపేదలకు వైద్య సహాయం అందించడం జూనియర్ ఆర్టిస్టులకు ఆర్థిక సహాయం అందించడం కష్టాల్లో ఉన్న ప్రజలకు అన్నివేళలా అండగా ఉండటం తోపాటు సినీ పరిసరములో ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రలను పోషించి జీవించి ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన వ్యక్తిగా మెగాస్టార్ చిరంజీవి గుర్తుకు వస్తారని అన్నారు. స్వయంకృషి సినిమా ద్వారా ఒక నిరుపేద వ్యక్తి పట్టుదలతో ఏ విధంగా సంపన్నుడు కాగలడు అనే అంశాన్ని తెరపై చూపిస్తే అటువంటి సంఘటనలను ఆధారంగా తీసుకొని ఎంతోమంది ప్రేరణ పొందినట్లు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు స్వయంకృషి పట్టుదలతో ఉన్నత స్థానానికి ఎదగాలని రవికుమార్ ఆకాంక్షించారు.

## ఆర్ అండ్ బి స్థలాల్లో భారీ కట్టడాలు

**– దారి లేక రైతుల ఇబ్బందులు – పట్టించుకోని అధికారులు**



**మండవల్లి,మేజర్ న్యూస్:** మండవల్లి మండలంలో ఆర్ అండ్ బి స్థలాల్లో భారీ కట్టడాలు కడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండవల్లి మండలం చింతపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డు మార్జిను అక్రమించుకొని భారీ కట్టడాలు నిర్మిస్తున్నారు. చేపల రైతులు ఆర్ అండ్ బి అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉన్నారు. రైతులు మా చెరువులకు దారి కావాలి అని ఎంత అడిగినా బలే దొరబాబు అనే అతను రైతుల మాటలను బేఖాతరు చేసి నిర్మాణాలను కొనసాగిస్తున్నారని రైతులు వాపోయారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1,64,500లు అందజేత



**ఏలూరు,మేజర్ న్యూస్:** 8వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త రెడ్డి జగదీశ్వర్ రావు కుమారుడు రెడ్డి సతీష్ హృదయ సంబంధిత ఆపరేషన్ చేయించడం జరిగింది. ఆ విషయాన్ని తెలుసుకున్న క్లస్టర్ ఇంచార్జ్ మారం అను ఆపరేషన్‌కి సంబ ంధించిన వివరాలను అడిగి తెలుసుకుని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి)దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే చంటి వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1,64,500లు మంజూరు చేయించి రెడ్డి జగదీశ్వర్ రావుకి చెక్ ఇప్పించడం జరిగింది ఆపరేషన్ విషయంలో వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే చంటికి మారం అను కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు పొదలాడలో రీసర్వేపై గ్రామ సభ

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలోని పొదలాడలో సోమవారం రెవెన్యూ రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గ్రామసభ నిర్వహి ంచనున్నట్లు తాహిసీల్దార్ యమ్.సుందర్రాజు చెప్పారు.సాయం త్రం.4గం"సభ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి తాడేపల్లిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి కౌసర్ భానో హాజరు కానున్నట్లు చెప్పారు. దీనిపై రైతులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భూసమస్యల పరిష్కరిస్తామని చెప్పారు. రైతులందరు తప్పక హాజరుకావాలని చెప్పారు.

## మాజీ సర్పంచ్ గొంట్ల గణపతి తండ్రికి మాజీ ఎమ్మెల్యే వేటూకూరి నివాళి




**ఉండి,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు,ఆకివీడు మాజీ సర్పంచ్ గొంట్ల గణపతి తండ్రి గొంట్ల వెంకట సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన ఉండి మాజీ ఎమ్మెల్యే,శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత వేటూకూరి వెంకట శివరామరాజు.

# ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు : జెసి రాహుల్



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ అన్నారు. ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెం మండలం మోదుగుగుంట గ్రామం వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. వరి కోతలు ఎన్ని రోజుల్లో వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు నుండి వరి కోతలు మొదలు అవుతాయని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ కె లు ద్వారా ఏప్రిల్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారానికల్లా సిద్ధము చేయాలని రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది పూర్తిస్థాయిలో నియమించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోనె సంచులు, జిపిఎస్ పరికరాలు,హమాలీలు, వాహనాలు, ఏర్పాటు చేసుకుని సిద్ధముగా ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ద్వారా అన్ని రకముల ధాన్యమును సేకరించటం జరుగుతుందని అన్నారు. సాధారణ రకం క్వింటాకు 2,300 రూపాయలు, ఏ గ్రేడ్ రకం క్వింటాకు 2,320 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను సిద్ధం చేసి డివిజన్ మండల గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి రవి సీజన్లో ధాన్యం కొనుగోలుకు సంసిద్ధులు కావాలని సంబంధిత శాఖల అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, ఎంఏఓ ఆర్ఎస్ ప్రసాద్,తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, వీఏవోలు, వీఆర్వోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న పాలకులపై పోరాటం




**పోలవరం,మేజర్ న్యూస్:** నవ యువ సమాఖ్య మండల నాయకులు చదల శివ మీడియం శ్రీను అధ్యక్షతన జరిగిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమం రెడ్డినాగంపాలెంలో జరిగింది. సుమారు వందమంది విద్యార్థి, యువజనులు పాల్గొని ముందుగా అమరులకు నివాళులు అర్పించారు. నవ యువ సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ మోహన్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజకీయ జీవితం 7 సంవత్సరాలు అయినప్పటికీ ఎంతో స్ఫూర్తివంతమైనదని నేటి విద్యార్థులు భగత్ సింగ్ నుండి దేశభక్తి భావాలు ఆదర్శంగా పొందాలని, వారి స్ఫూర్తితో నేడు దేశంలో ఉన్న అనేక సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కె.భాష మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసు నుండి స్వతంత్ర భావాలతో నిలబడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, భారత సంపన్న వర్గాలు మతోన్మాదాన్ని రెచ్చగొట్టేయని ఆ సందర్భంలో భగత్ సింగ్ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఎన్నో వ్యాసాలు రాశాడు అన్నారు. ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కుంజం రామారావు కూడా ఈ సభలో పాల్గొని గిరిజనలు కోల్పోతున్న హక్కుల గురించి మాట్లాడారు యువత హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం దేశంలో పెరుగుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా మతోన్మాది దిష్టిబొమ్మను విద్యార్థి యువజన నాయకులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, తగులబెట్టారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యం



**ఏలూరు,మేజర్న్యూస్:** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆదివారం వినతులు అందించడానికి పలువురు వచ్చారు. నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బడేటి చంటికి వినతులు అందజేశారు. వాటిని స్వయంగా పరిశీలించిన ఆయన సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే ఫోన్లో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పలువురు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా గుణం కలిగిన మెగా కుటుంబం : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్:** మెగా కుటుంబం సేవాగుణం కలిగిన కుటుంబమని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. చిరంజీవి తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు రక్తదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ నెల 27వ తేదీన రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని మెగా అభిమానులు, స్థానిక ప్రభుత్వాసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన మెగా అభిమానులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో మెగా అభిమానులు సేవా కార్యక్రమాలు చేయడంఅభినందనీయమన్నారు. చిరంజీవి కుటుంబంలోనే సేవా గుణం ఉందని పేర్కొన్నారు.చిరంజీవి ఎన్నో పదవులు అధిరోహించి, ప్రజలకు సేవ చేస్తే ఆయన తమ్ముడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, టీడీపీ నాయకులు కొట్టు మనోజ్, మారం అను, త్రిపర్ణ రాజేష్,జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్,బీజేపీ నాయకులు నడపన దానభాస్కరరావు,మెగా అభిమానులు డి.అరవింద్, కోపల్లి శ్రీనివాస్,రోహిత్, ప్రేమ్ చరణ్,వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సభ్యులలో అక్షరాస్యత పట్ల ఆసక్తి కోసం ఉల్లాస్



**భీమడోలు,మేజర్ న్యూస్:** స్వయం సహాయక సభ్యులలో అక్షరాస్యత పట్ల ఆసక్తి పెంచడం, సంఘాల పరంగా వారు రోజువారి కార్యక్రమాలు ఇతరుల సహాయం లేకుండా నేరుగా నిర్వహించుకునేందుకు డిఆర్డిఏ ఆధ్వర్యంలో రూపొందించి అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమం సహకరిస్తుందని, వయోజన విద్య జిల్లా సహాసంచాలకులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఐకెపి కేంద్రాల ద్వారా ఇప్పటికే అక్షరాస్యులుగా మారిన స్వయం సహాయక సంఘ సభ్యులను మరింత అక్షరాస్యులుగా మార్చేందుకు డిఆర్డిఏ ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ మేరకు వారికి అవసరమైన బోధన శిక్షణా తరగతులను దాదాపుగా 40 రోజులు పాటు నిర్వహించారు. వీరి స్థాయిని పరిశీలించేందుకు ఆదివారం మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు.ఈ క్రమంలో భీమడోలు మండలంలో గల 8 పరీక్ష కేంద్రాల్లో, (వీటిలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, మరొక నాలుగు కేంద్రాల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల్లో) ఆదివారం పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు కొనసాగిన తీరును వయోజన విద్య సహసంచాలకులతోపాటు, మండల విద్యాధికారి భాస్కర్ కుమార్ పరిశీలించారు. వీరికి భీమడోలు ఎపిఎం వారి సిబ్బంది సహకరించారు. పరీక్షలకు 250 మంది హాజరయ్యారని తెలిపారు.

## మహానేత దొమ్మేటి వెంకటరెడ్డి యువతకు ఆదర్శం

**– రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పోరాట స్ఫూర్తి,సమాజ మార్పు కోసం విద్య [illegible] విద్యకు,వివిధ అభివృద్ధి సేవా కార్యక్రమాలకు తన ఆస్తిని ధారపోసి త్యాగమూర్తి దొమ్మేటి వెంకటరెడ్డిని మంత్రి రామానాయుడు కొనియాడారు.ఆదివారం పట్టణంలో దొమ్మేటి వెంకటరెడ్డి 172 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలను వేసి మంత్రి రామానాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని గట్టిగా పోరాడిన వ్యక్తి అన్నారు. ఈడిగ అన్న పదాన్ని బ్రిటిష్ వారితో పోరాడి శెట్టిబలిజగా మార్పించిన మహానుభావుడని అన్నారు.తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత బిసి సంక్షేమానికి పెద్దపీట వేసి,అన్ని రంగాలలో మంచి ప్రోత్సాహం అందించామని మంత్రి నిమ్మల రామానా యుడు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు,బోనం నాని,చినమిల్లి గణపతిరావు,కడలి గోపాలరావు,గూడూరి హనుమంతరావు, బురాబత్తుల రాంబాబు,శెట్టి బలిజ నాయకులు,పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ జాతి పితమహుడు దొమ్మేటి వెంకటరెడ్డి



**ఇరగవరం,మేజర్ న్యూస్:** శెట్టిబలిజ జాతి పితమహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జన్మదిన వేడుకను మండలంలోని ఇరగవరంలో ఘనంగా నిర్వహించారు. కులాలు ఏర్పడకముందు శెట్టిబలిజ కుల నామకారణం చేసి జాతిని ఒకతాటిపై నడిపిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని శెట్టిబలిజ సంఘ నాయకులు పి.వేణు అన్నారు. ఆయనను స్మరణకు తెచ్చుకోవడం దైవ చింతనవంటిదని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పూలమాలలతో ఘనంగా నివాళులార్పించారు. కార్యక్రమంలో ఇరగవరం శెట్టిబలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కావాలి





– ప్రచార జాతా ప్రారంభించిన సిపిఐ నేత అక్కినేని వనజ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర,ప్రజా వ్యతిరేకవిధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు,పార్టీ ఏలూరు ఇన్చార్జ్ అక్కినేని వనజ పిలుపునిచ్చారు.సిపిఐ శతవార్షికోత్సవాల సందర్భంగా నరేంద్ర మోడీ నిరంకుశ పాలనను,నిరసిస్తూ రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ స్వాతంత్ర సమరయోధుడు,భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని దేశవ్యాపిత పిలుపులో భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రచారజాతాను జెండా ఊపిజాతాను ప్రారంభించారు. ప్రచార జాతా సందర్భంగా నాయకులకు,శ్రేణులకు,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. జిల్లా కార్యాలయం నుండి చింత చెట్టు సెంటర్ రోడ్డు,నుండి భగత్ సింగ్ సెంటర్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి అక్కినేని వనజ, డేగా ప్రభాకర్, మన్నవ కృష్ణ చైతన్య,బండి వెంకటేశ్వరరావులు పూలమాలలువేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి అల్లూరి సీతారామరాజు సెంటర్,డి-సెంటర్ నుండి ఆర్ఆర్ పేట మీదుగా ర్యాలీ సిపిఐ జిల్లా కార్యాలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేయడానికి సిద్ధపడి స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మోడీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రచార జాతాలో జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,బాడిస రాము,కారం దారయ్య,సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని,ఉప్పులూరి లక్ష్మి,,భవాని,ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు,ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు,రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బళ్ల కనకదుర్గారావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య,రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ సిపిఐ నాయకులు నిమ్మగడ్డ నరసింహ, పొట్టేలు పెంటయ్య, ఆనంద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, కే క్రాంతి కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవన శైలి అవలంబించాలి




**కైకలూరు,మేజర్‌న్యూస్ :** లయన్స్‌క్లబ్ ఆఫ్ కైకలూరు మగువ ఆధ్వర్యంలో ఆదివారము 3కెఎం డయాబెటిస్ అవగాహన నడక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికేర్ హాస్పిటల్స్, డా.జ్ఞానస, (ఎండి) ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మధుమేహం ప్రభావం పెరుగుతుండటం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించాలన్న అవసరం గురించి వివరించారు. రోజువారీ నడక, సమతుల్య ఆహారం,పూర్వగమన పరీక్షలు చాలా ముఖ్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది.సామాన్య ప్రజలుఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావడంలో ప్రధాన భాగమని ఈఅవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన డా.జ్ఞానసకి, మెడికేర్ హాస్పిటల్, మరియు పాల్గొన్న అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ ఎస్.మాధవి, కార్యదర్శి లయన్ కె.మాధవి,ఖజానాదారు లయన్ ఎం.మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# 8 హైవే మొబైల్ వాహనాలకు జిపిఆర్ఎస్ అమరిక



– రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు చర్యలు : డిఎస్పి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతను మెరుగు పరిచేందుకు కీలక చర్యలు తీసుకున్న నేపథ్యంలో డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ఏలూరు జిల్లా ప్రాంతంలోని 8 హైవే మొబైల్స్‌కు జిపిఆర్ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ అమర్చారు.

ఈ చర్య వల్ల హైవే మొబైల్ వాహనాల భద్రతా పర్యవేక్షణ మరింత మెరుగుపడి, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో సమయా నుకూలంగా స్పందించే అవకాశం లభిస్తుంది. హైవే మొబైల్ సిబ్బందికి రేడియం జాకెట్లు, బేటన్స్ అందజేయడం ద్వారా సిబ్బంది మరింత సౌకర్యంగా విధులు నిర్వర్తించగలుగుతారు.హైవే లలో ప్రమాదాల నివారణకు కొరకు సమర్థవంతంగా నివారించేందుకు, నేషనల్ హైవే లు ,స్టేట్ హైవేల్లో పోలీస్ పర్యవేక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకోబడుతున్నాయి.హైవే మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకర చర్యలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు,పెట్రోలింగ్ ఏర్పాటు చేయబడింది.జిల్లా ప్రజలంతా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి, హైవేలలో రోడ్డు భద్రతను పాటిస్తూ ప్రయాణం చేయాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా హైవే ప్రమాదాల సమాచారం కోసం హైవే మొబైల్,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8332959175కు లేదా డయల్ 112 ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## భగత్ సింగ్ చూపిన లౌకిక సమ సమాజ మార్గం అనుసరణీయం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భగత్ సింగ్ చూపిన లౌకిక ,సమ సమాజ మార్గం నేటి మతోన్మాద రాజకీయాలకు విరుగుడని, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని పలు ప్రాంతాలలో ఆదివారం నిర్వహించారు. భీమడోలు లోని బాలుర ప్రత్యేక వసతి గృహంలో,నిర్వాహకులు గురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.లింగరాజు పాల్గొన్నారు. వసతి గృహ నిర్వాహకులతో పాటు, లింగరాజు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి. సత్కరించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ జీవిత విశేషాలు ఇతర అంశాల గురించి విద్యార్థులకు లింగరాజు వివరించారు. కార్యక్రమంలో వసతి గృహానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## విప్లవ సూరీడు భగత్ సింగ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీపాద శ్రీవల్లభ కూచిపూడి నాట్య నిలయం ఆధ్వర్యంలో దొండపాడు లోని నాట్య శిక్షణా కేంద్రం నందు విప్లవవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని జరిగింది.ఈ సందర్భంగా నాట్య గురువు మేదరమెట్ల శిరీష మాట్లాడుతూ విప్లవం మానవ జాతికి శాశ్వత హక్కు అనీ, స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరీ జన్మహక్కు అనీ నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి భరత మాత దాస్య విముక్తికై విప్లవ మార్గంలో పోరాడిన ఎర్ర సూర్యుడు భగత్ సింగ్ అని అన్నారు. ఉరితాడును ముద్దాడి వరమాలగా మెడలో వేసుకుని ఉరి కంభంపై నిదురించిన విప్లవం కన్న ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్య విద్యార్థులు గాయత్రి, వైష్ణవి,దేవకి, భువనేశ్వరి,ప్రణవి, అన్విత, జాహ్నవి,హిమజ,చక్రిక మొదలగువారు పాల్గొన్నారు.

## 31వ తేదీలోగా రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 31వ తేదీకి ముందుగానే రేషన్ లబ్దిదారులు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని,సదరు ఈకేవైసీ ప్రక్రియను లబ్ధిదారులతో సత్వరమే పూర్తి చేయించవలసినదిగా ఏలూరు జిల్లాలోని అందరూ పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్లను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆదేశించారు. ఈ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని సూచనలు చేయాలన్నారు. జిల్లాలో 1,56వేల యూనిట్లు ఇంకనూ ఈకేవైసీ చేయించుకో వలసియున్నదని ,దీనిని అమలు చేసేందుకు అనేక పద్ధతులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో ,రేషన్ షాపులలో డీలర్ వద్ద ఉన్న ఈ-పాస్ పరికరాలు ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ అప్డేట్ చేసుకోవచ్చునన్నారు.5 సంవత్సరాల లోపు పిల్లలు మినహా, మిగిలిన లబ్దిదారులు ఈకేవైసీ ప్రక్రియను తక్షణమేపూర్తి చేయాలన్నారు. ఇది ముఖ్యంగా ప్రభుత్వ నిధుల, రేషన్ పంపిణీ వ్యవస్థను సక్రమమగా అమలుచేయడానికి, అక్రమ వినియోగాన్ని నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు.

# రైతులను చైతన్య పరుస్తున్న గ్రామీణ విశ్లేషణాత్మక సదస్సులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ విశ్లేషణాత్మక సదస్సులు రైతులను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని,ఏలూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణి కుమార్ అన్నారు.పాతూరు గ్రామంలోని రైతుసేవా కేంద్రం వద్ద శనివారం గ్రామఅవగాహన,కృషి అనుభవ కార్యక్రమం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత నెలరోజుల కాలంగా వ్యవసాయ క్షేత్రాల అధ్యయనంలో భాగంగా ప్రకాశం జిల్లా మార్కాపురం వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు పాతూరు గ్రామంలో క్యాంప్ ఏర్పాటు చేసుకొని, గత నెల రోజులుగా రైతులతో మమేకమై, వారి అనుభవాలు తెలుసుకుంటూ, తమ సలహాలు సూచనలు వారికి అందజేయడంతో పాటు తరచుగా వ్యవసాయ శాఖ అధికారులను ఆ గ్రామానికి తీసుకువచ్చి రైతులతో సమావేశాలను ఏర్పాటు చేశారు.ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్తతోపాటు,శాస్త్రవేత్త నాగేంద్ర బాబు, భీమడోలు వ్యవసాయ అధికారి ఉషారాణి, సచివాలయ వ్యవసాయ సహాయకులు పైలు భాను పాల్గొన్నారు. రైతు సేవా కేంద్రానికి వచ్చిన వ్యవసాయ శాఖ ప్రముఖులు వ్యవసాయ భూములను క్షేత్ర సందర్శన చేశారు. రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా కొన్ని వ్యవసాయ క్షేత్రాల్లో ఆకునల్లి తెగులు,ఆకు కుళ్ళు తెగులు ఆశించినట్లు గమనించారు. వాటి నివారణకు పర్యావరణహితంగా అమలు చేయవలసిన యాజమాన్య పద్ధతులు, ఇతర విధానాల గురించి తెలియజేశారు.

# నెగ్గిపూడి బాలుర బి.సి. గురుకుల పాఠశాలలో ప్రవేశాల తేదీ పొడిగింపు

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మార్టేరు సమీపంలో నెగ్గిపూడి లో మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల పెనుగొండ (నెగ్గిపూడి)లో ఎంట్రన్స్ ఎగ్జామ్ ద్వారా చేరేందుకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఎం.పద్మ శనివారం తెలిపారు. రాబోయే 2025–26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి లోను, ప్రస్తుతం ఉన్న బ్యాక్‌లాగ్ 6,7,8,9 తరగతుల్లో చేరేందుకు అర్హత కలిగిన విద్యార్థులు mj papbcwreis.afcfss.in ద్వారా దరఖాస్తు చేసుకొని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# చేనేతకు ఉచిత విద్యుత్తు హర్షణీయం

### – చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు ఉచిత విద్యుత్తును మంత్రివర్గం ఆమోదించడం హర్షణీయం అని చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంలో చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుకు చేనేతకు 200 యూనిట్లు,పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నట్లు చేసిన ప్రకటన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

చేనేత కార్మికులకు వర్క్ షెడ్‌లను ప్రభుత్వం నిర్మించి,రూ.5 లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు.చేనేత కార్మికులకు సిల్క్ రాయితీని టిడిపి ప్రభుత్వం గతంలో ఉన్నప్పుడు ఇచ్చేవారని దానిని పునరుద్ధరించాలని కోరారు.చీరలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి,11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. చేనేత కార్మికులకు బ్యాంకులో వ్యక్తిగత పూచీకత్తుతో రూ.5 లక్షల సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలన్నారు. బీవర్స్ చేనేత సొసైటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్‌ని అవమానించిన వారిని శిక్షించాలి -నర్సాపురంలో ధర్నా



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**దూబ చర్ల గ్రామంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది కులాహంకారులు చెప్పులు దండ వేశారు. అంబేద్కర్ ని అవమానపరిచిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ నియోజకవర్గ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానికఅంబేద్కర్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. దుండగులను వెంటనే శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇంజేటి జాన్ కెనడి, కాకిలేటి ఆనంద్ కుమార్, అడిదెల శరత్, నేల రవికుమార్, నల్లి జె వి.ఆర్, నేతల రాజు, చిలకపాటి జోసెఫ్, చిన్నం వెంకట్రావు, పాలపర్తి పెద్దిరాజు, వర్ధనపు సుధాకర్, గాది రవి, దాసరి రాజు, వర్ధనపు టింకు, తోట చిట్టిబాబు, మైలె వీర సింహ, గోగులమండ చంద్రశేఖర్, తణుకుల రాజబాబు, గొట్టుముక్కల వేణు, పిట్టా రామా రావు, మెట్టు సువర్ణ రాజు, కొల్లా బత్తుల సత్యానందం, కలిగితి సురేష్, టి ,వెంకటేశ్వరరావు, సోడదాసు రత్న రాజు, పాకిర్ల ప్రసాద్ బాబు, పిట్ట రాజబాబు, మురాల స్వామి, మైలాబుత్తుల నాగరాజు, కొల్లా బత్తుల ఆనందరావు, చాట్ల జోసెఫ్, కత్తిమండ నాని, కోనల శ్యామ్, గోరింకల సురేష్, పి రాము, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలి : ఏఐఎస్ఎఫ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు భగత్‌సింగ్ రచనలను అధ్యయనం చేసి ఆయన స్ఫూర్తితో పోరాడాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభ స్థానికఆదిత్య డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు ఏఐఎస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులు కే.శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసెమినార్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీని సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగించే గాంధీఅహింసవాద పద్ధతుల్ని భగత్‌సింగ్ వ్యతిరేకించారన్నారు.

గాంధీ మార్గానికి భిన్నంగా మార్క్సిస్టు మార్గాన్ని యువతరానికి భగత్‌సింగ్ సూచించాడన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయి కుమార్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ తన ఏడేళ్ల రాజకీయ జీవితకాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచంలోని సామ్రాజ్యవాదం సమూలంగా అంతంకావాలని, భారత దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాడాడన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎం.క్రాంతి కుమార్,కళాశాల విద్యార్థినీలు గాయత్రి, రచన మాట్లాడుతూ సమాజం పైన మన బాధ్యత కూడా ఉందని విద్యార్థులు అందరూ గ్రహించి అటువైపుగా అడుగులు వేయాలని,ఆపదలో ఉన్న వారికి సాయం చేసి ఆదుకోవాలన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం మండల,డివిజనల్ ,మున్సిపల్ ,జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి ఈ నెల 27న పోలవరం పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఈనెల 24న సోమవారం పోలవరం పర్యటన సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉండరు.కానీ జిల్లాస్థాయి అధికారులు ప్రజలనుంచి ఫిర్యాదులను యధావిధిగా స్వీకరించడం జరుగుతుందన్నారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం తోపాటు మండల,డివిజనల్, మున్సిపల్, జిల్లా స్థాయిలో కూడా నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చునన్నారు.

# ఆరోగ్య వర్షిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మొగల్తూరు, మేజర్‌న్యూస్:** మొగల్తూరు మండల పంచాయతీ ఆఫీస్ నందు ఆరోగ్య వర్షిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు సందర్శించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంసందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరాలని ఆరోగ్య వర్షిని ట్రస్ట్ వారు నిర్వహించినటువంటి సేవలకు ఇంతటి ప్రజాస్పందన లభించటం అమోఘమని నిర్వాహకులు నాగిడి రాంబాబును అభినందించారు. ఈ మెడికల్ క్యాంపులో గుండె, ఊపిరితిత్తులు, వెరికోస్ వేన్స్, జనరల్ చెకప్, నరాల బలహీనత, తలనొప్పి, కాళ్ళ తిమ్మిర్లు, కీళ్ళ నొప్పులు, జ్వరము, దగ్గు, ఆయాసము, ప్రసూతి , చెవి, ముక్కు, గొంతు, గర్భకోశ,తెల్లబట్ట, బహిష్టు సంబంధిత సమస్యలుకు ఉచితంగా టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, మాజీ ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, బొల్లా చంటి, సీనియర్ నాయకులు మామిడిశెట్టి సత్యనారాయణ, నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, పాల రాంబాబు, బళ్ల శ్రీను, వెలిది పుల్లారావు, దల్లా రత్నరాజు, భోగరాజు, జక్కం కాశి, తదితరులు పాల్గొన్నారు.

## 24న కళాకారుల సంఘం నెలవారి సభ

### : జబర్దస్త్ అప్పారావు రాక

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం 154వ నెలవారీ సభ కార్యక్రమం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని గీతా మందిరంలో ఈ నెల 24వ తేదీ సోమవారం రాత్రి నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాస బాబూరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందమూరి సర్పంచి శనగన వరలక్ష్మి, రాంబాబు దంపతులకు గౌరవ సత్కారం, సినీ, టీవీ, నాటక రంగ హాస్యన టుడు జబర్దస్త్ అప్పారావుకు కళా పురస్కారం,స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పర్యవేక్షకుడు దొంతల విజయకుమార్‌కు ఉద్యోగ సేవా పురస్కారం అందజేయనున్నట్టు వివరించారు.

రెండు శస్త్ర చికిత్సలు చేయగా అనారోగ్యం,పేదరికంతో ఇబ్బంది పడుతున్న రంగస్థల నటి జి.నాగమణికి ఆర్థిక సత్కారం చేస్తున్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. జబర్దస్త్ అప్పారావు బృందం హాస్యవల్లరి, స్థానిక కళాకారులు సంగీత విభావరి నిర్వహిస్తారు.

# అంబేద్కర్‌ను అవమానించిన వారికి మరణశిక్ష విధించేలా చట్టం చేయండి



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: కులం,జాతి,డబ్బు, అహంకారంతో ఉన్న కొంతమంది దౌర్భాగ్యులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించలేకపోతున్నారని,అటువంటి వారిని నడి బజార్లో కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేసింది. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గాంధీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడంపై స్పందించిన జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ సభ్యులు ఆదివారం జీలుగుమిల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సిరిశెట్టి రాఘవులు, బొంతు రవితేజ, మర్రి జాన్ మోజెష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ప్రపంచ అగ్ర దేశాలు గుర్తించి వారి నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పాదాభివందనాలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలు వారి అడుగుజాడల్లో నడుస్తుంటే, భారతదేశంలో కుల, జాతి, డబ్బు అహంకారంతో ఉన్న కొందరు ప్రపంచ మేధావిగా గుర్తించలేక పోవడమే కాకుండా అవమానిస్తున్నారని అన్నారు. చదువురాని చదువుకోలేని కొందరి కుల అహంకార ద్రోహులు బాబా సాహెబ్ అంబేద్కర్ విలువలను తెలుసుకోలేకపోతున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో భిన్నజాతులు, విభిన్న మతాలవారు సరి సమానంగా జీవించే విధంగా రాజ్యాంగాన్ని పొందుపరిచారు. అంబేద్కర్ వ్యతిరేక వాదులకు ఖబద్దార్ గుర్తుంచుకొండి తమ ప్రతాపం చూపిస్తే తట్టుకోలేరంటూ హెచ్చరించారు. దోషులను పట్టుకోవడంలో అధికార యంత్రాంగం కూడా దాసోహం అయిపోతున్నారని ఎద్దేవా చేశారు. సరైన ఆధారాలతో దోషులను పట్టుకుని నడి బజార్లో శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలన్నిటికీ రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవమానం జరిగినప్పుడు ముందుకు వచ్చిన నాయకులు ఊక దంపుడు మాటలు చెప్పి తాత్కాలికంగా ఉద్యమాన్ని మాయమాటలతో చల్లారిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అంబేద్కర్ విగ్రహాలకి రక్షణ కల్పిస్తూ, విగ్రహాలను అవమానించిన వ్యక్తులకు మరణశిక్ష విధించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దోషులను ప్రజల ముందు పెట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగమూరి ప్రభాకర్, బొంతు లక్ష్మణ, చేబత్తిన వెంకటరమణ, పాలోజీ దుర్గ ప్రసాద్, పోలుకొండ నరసింహారావు, షేక్ హుస్సేన్, పొనుగుమాటి సాయిరాం, బొంతు రామకృష్ణ, వాసబత్తుల గంగాధర్, జి రామారావు, జి జగదీష్ అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఎల్‌టిసిలో కొనసాగుతున్న సందడి





**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలోని అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో సందడి కొనసాగుతుంది. కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ప్రజల సందర్శిస్తున్నారు. ఈనెల 21 నుండి 25 వరకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళల ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. పంజాబ్, హర్యానా, జమ్మూ కాశ్మీర్, గుజరాత్, అస్సాం, వెస్ట్ బెంగాల్, కేరళ, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు 85 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. పిల్లల ఆట వస్తువుల దగ్గర నుండి ఆ రాష్ట్రాలలో సంప్రదాయంగా తయారు చేస్తున్న చేతివృత్తుల ఉత్పత్తులను ప్రజలు తిలకించటంతో పాటు కొనుగోలు చేస్తున్నారు. శనివారం కేంద్ర రాష్ట్ర మంత్రులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తదితరులు ఎగ్జిబిషన్ను పరిశీలించారు. ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కావలి నాని, తదితరులు పరిశీలించారు. ఏర్పాట్లను ఈపీసీహెచ్ దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ కల్వకొలను నాగ తులసీరావ్ పర్యవేక్షిస్తున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు అలరిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఇంత పెద్ద ఎత్తున ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయకపోవడంతో చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

# మీరా గ్రంథాలయంలో భగత్ సింగ్ వర్ధంతి



**నరసాపురం, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువ కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని ఆదివారం స్థానిక బస్టాండ్ దగ్గర మీరా గ్రంథాలయంలో డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు కేతినేడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. అతి చిన్న వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు. నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదన్నారు. కానీ ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతుల్ని అధికారికంగా జరపాలని అన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బూడిదజోగేశ్వరరావు, మంచిలి నీలకంఠం, నోముల కొండ,కోడి లక్ష్మణ్, వాసా రామలింగం, పైల అప్పలనాయుడు తదిరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్రం కోసం బలిదానమైన వీరుడు భగత్ సింగ్

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వాళ్ళతో వీరోచితంగా పోరాడుతూ బలిదానం అయిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ లోని దేశభక్తి, జాతీయత పోరాట పటిమను నేటి విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు పిలుపునిచ్చారు. ఆదివారం వంకా వారి గూడెం వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల నందు దేశ స్వతంత్రం కోసం అతి పి న్నవయసులో ఉరితాడును ఊయలుగా భావించి సర్దార్ భగత్ సింగ్ బలిదానమైన రోజు ను స్మరించుకుంటూ వారి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు కే గౌరీ శ్రీ, వి కామేశ్వరి, వి మనోహర్ రెడ్డి, పి అమల, పండు భవాని, సిహెచ్ కృష్ణవేణి, సాయి జగదాంబికా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ భగత్ సింగ్ చిత్రపటాన్ని బ్లాక్ బోర్డ్ పై భగత్ సింగ్ చిత్రాన్ని విద్యార్థి కొవ్వాసి భాను ప్రకాష్ చిత్రీకరించి అలరించాడు.

# వైభవంగా శ్రీ షిర్డి సాయి మందిర్ వార్షికోత్సవ వేడుకలు

**– హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు, బడేటి రేణుక, ఎస్ఎంఆర్**





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆదివారపుపేటలో వేంచేసియున్న శ్రీ షిర్డిసాయి ప్రేమ మందిర్ 6వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొని, బాబావారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం బాబావారికి కాకడ హారతి ఇచ్చిన అనంతరం అఖండ దీపారాధన, గోపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 108 కలశాలతో మహిళలు గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే వివిధ నదీ పుష్కరిణి జలాలతో బాబావారిని ఆలయ అర్చకులు గంగాధర్ అభిషిక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి బడేటి రేణుక,కొట్టు మనోజ్, మోటేపల్లి చంద్రశేఖర్ దంపతులు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు తదితరులు పాల్గొని, బాబావారికి జలాలతో అభిషేకం చేశారు.

అనంతరం బాబా విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బాబా ఆలయ పరిసర ప్రాంతాలు బాబా నామస్మరణతో మార్మోగాయి. అనంతరం నిర్వహించిన మహాఅన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించి, స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మహా అన్నసమారాధన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇసుకపల్లి తాతారావును పలువురు అభినందించారు.

# నకిలీ పోలీసుల గుట్టురట్టు : 9 మందిపై కేసు నమోదు




**ఏలూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** బజాజ్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లుగా పని చేస్తున్న వ్యక్తులు తాము పోలీసులమని,సిఐలమని పలువురికి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేయడమే కాకుండా ఏకంగా మహిళా పోలీస్ కే ఫోన్ చేసి నేను సీఐని చెప్పి నమ్మించి ఆమె వద్ద నుండి స్థానికుల వివరాలను సేకరించే ప్రయత్నం చేసిన ముఠాపై ఏలూరు మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాధారణంగా ఫైనాన్స్ కంపెనీ నుండి ఫైనాన్స్ తీసుకునే సమయంలో పలు రకాల పత్రాలపై సంతకాలు తీసుకుంటూ ఉంటారు వారు తిరిగి ఇవ్వకుంటే వాటిని వసూలు చేసేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ప్రయత్నిస్తారు. అందుకు భిన్నం,గా ఏలూరు నగరంలో బజాజ్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్న సాధారణ ఉద్యోగులు ఏకంగా పోలీసులపేరును వినియోగిస్తూ పలువురిని బురిడీ కొట్టించారు చింతలపూడి ప్రాంతంలో మహిళ పోలీస్ గా పని చేస్తున్న మహిళ పోలీసు కు గడ్డం శ్రీనివాస్ అనే వ్యక్తి ఫోన్ చేసి తాను ఏలూరు నగరంలో సీఐ గా పని చేస్తున్నాడని తన పేరు నాగరాజని ఆమెకు తెలిపి ఓ వ్యక్తి పేరును ఆమెకు ఫోన్లో చెప్పి అతని వివరాలు ఫోటోలు ఆధార్ కార్డులు పూర్తి సమాచారాన్ని తనకు పంపించాలని ఆదేశించాడు. దీంతో ఆమెకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతం నుండి ఇలా ఫోన్ చేసి ప్రజలను బురిడీ కొట్టించి మోసాలకు పాల్పడుతున్నారని గుర్తించి వెంటనే వారిపై కేసు నమోదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా బజాజ్ ఫైనాన్స్ లో పనిచేస్తున్న గడ్డం శ్రీనివాస్ గడ్డం కిషోర్ మధ్యాహ్నపు వంశీకృష్ణ మరో ఇద్దరిపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఏలూరు,దుగ్గిరాల ప్రాంతానికి చెందిన కలగంటి గోవింద అనే వ్యక్తి బజాజ్ ఫైనాన్స్ లోన్ తీసుకున్నాడు తదుపరి అతను రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు అప్పట్లో కొందరు వ్యక్తులు తమ బజాజ్ ఫైనాన్స్ నుండి ఫోన్ చేస్తున్నామని ఇన్సూరెన్స్ సెటిల్మెంట్ కి సంతకాలు పెట్టాలని పెట్టించుకుని వెళ్లారు. అనంతరం ఐదు నెలల తర్వాత మరల కొందరు వ్యక్తులు అతనికి ఫోన్ చేసి తమ పోలీసులు మనీ తమ డబ్బు తమకు చెల్లించుకుంటే ఇంటికి వచ్చి అల్లరి చేస్తామని ఫోటోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించారు. దీంతో చేసేదేమీ లేక అతను మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు అయితే పై కేసు ఈ కేసు రెండు కేసులలో సూత్రధారులు తిరుపతికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉండగా బెంగళూరుకు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు మూడో పట్టణం పోలీసులు గుర్తించారు వీరిపై కేసు నమోదు చేసి వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తంగా ఈ రెండు కేసులలో 9 మందిపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 48 అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం : ఒకరిపై కేసు నమోదు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి ప్రసాద్ ఆదేశాలపై నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై శుభశేఖర్ సిబ్బందితో కలిసి రాబడిన సమాచారంపై ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం నిల్వ ఉంచిన ఆరేపల్లి వేణుగోపాల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 48 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అనధికారికంగా మద్యం నిల్వ చేయడం, విక్రయించడం చేసిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఘటనల గురించి సమాచారం అందించాలంటే డయల్ 112 నెంబరు లేదా ఆగిరిపల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796444 కు సమాచారం తెలియజేయాలని సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

# 25న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తరలి రావాలి



**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శేషు, 'సాయిల'**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని సూర్య కల్యాణ మండపంలో జరిగే ప్రధానమంత్రి ఉపాధి కల్పనా అవగాహన కార్యక్రమం శాసనభ్యులు సొంగా రోషన్ కుమార్ నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ఆసక్తి గల యువతీ యువకులు పెద్దఎత్తున రావాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం జంగారెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన మండల కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన జంగారెడ్డిగూడెంలోని సూర్య ఫంక్షన్ హాల్ నందు ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు బ్యాంకు అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ హాజరై యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఏవిధంగా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి, సబ్సిడీ ఎలా పొందాలి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి, ఏవిధమైన పరిశ్రమలు స్థాపించుకోవచ్చు వంటి సమగ్ర వివరాలు తెలియజేస్తారు అని తెలిపారు.

అలాగే శేషు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి 18 ఏళ్ళు నిండి కనీసం 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరు అర్హులు అని,కాబట్టి ఇలాంటి సువర్ణ అవకాశం నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అని కోరారు. మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం మొట్టమొదటిసారిగా జరుగుతుంది అని,ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో యువతి యువకులను యువ పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కుక్కల మాధవరావు, మాజీ జెడ్పిటిసీ శీలం రామచంద్రరావు, బూసా సత్యనారాయణ, ముళ్ళపూడి శ్రీను, లింగాల సత్యనారాయణ, ఆలపాటి రాము, బలుసు కిరణ్, తడిగడప నరేష్, గోలి అనిల్, రాగాని శ్రీను, కొట్టారు ప్రసాద్, బాబీ, యారమల్ల సబ్బారావు, వేములపల్లి శ్రీను, పల్లారావు, సుబ్రహ్మణ్యం, తాళ్లూరి వెంకటేశ్వరవు, గంట శ్రీను, లాగు సురేష్, మాణిక్యం, బజారు, గంగ, చిటికిన శ్రీను, అంజి, ప్రభాకర్, బండారు వెంకట్రావు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెపి అధ్యక్షునిగా దామిశెట్టి సాయి విశ్వనాథ్



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** టి.నరసాపురం మండలం బీజేపీ ఎన్నికల సమావేశం ఆదివారం మక్కినవారిగూడెంలో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షులు మాలెం పాటి హరిబాబు అధ్యక్షతన మండలం ఇంచార్జ్,రాష్ట్ర బీసీ నాయకుడు మోడేపల్లి నాగు మండలం రిటర్నింగ్ అధికారి కొండేపాటి రామకృష్ణ జిల్లా కార్యదర్శి జట్లా రాంబాబు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కాంచన మాల ఆధ్వర్యంలో జరిగింది. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా దామిశెట్టి సాయి విశ్వనాధ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మొదటిగా నలుగురు వీరంకి అయ్యప్ప,రాయల మల్లేష్,పాపోలు పూర్ణ శేఖర్ సాయి, విశ్వనాధ్ పోటీపడగా,ఏకగ్రీవంగా సాయి విశ్వనాధ్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వరరావు సత్యన్నారాయణ శ్యాం సుందర్ వినయ్ ప్రసాద్ వెంకట్రావు దుర్గాప్రసాద్ నాగార్జున దినేష్ వెంకటేశ్వరరావు సాదు ప్రసాద్ వాసు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.– బిజెపి అభివృద్ధికి కృషి :విశ్వనాధ్ – ఈ సందర్భంగా విశ్వనాధ్ మాట్లాడుతూ తనపై బిజెపి పెద్దలు నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా, రాష్ట్ర బిజెపి నాయకుల సహకారంతో కార్యక్రమాలు అందరి సమన్వయంతో నిర్వహిస్తూ, మండలంలో బిజెపి అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పాశ్చ్యానగరం ఎంపిపి స్కూల్‌కు కొత్త మోటార్ ఏర్పాటు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం పాశ్చ్యానగరం గ్రామ పంచాయతీలో తొమ్మండ్రువారి గూడెంలో ఎంపిపి స్కూల్ నందు,మోటార్ కాలిపోవటంతో వెంటనే సర్పంచ్ తొమ్మండ్రు మోహనరావు స్పందించారు. టిడిపి నాయకులు తొమ్మాండ్రు రవితేజ,విస్సాంపల్లి వరప్రసాద్, ఆధ్వర్యంలో కొత్త మోటార్ బిగించటం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ మెంబర్, సొంగ రాములు, వరికూటి కృష్ణ,యంట్రాపాటి సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ప్రభుదాస్ , పంచాయతీ గుమస్తా మధు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఉల్లాస్ పరీక్షలు : 99.18 శాతం మంది హాజరు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలోని 27 మండలాల్లో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ ఫ్లాన్‌ట్ పరీక్షకు రిజిస్టర్ అయిన 7,321 మందికి గాను 7,261 మంది (99.18 శాతం )హాజరై పరీక్ష రాసినట్లు వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.సి హెచ్ ప్రభాకర్ రావు తెలిపారు. పటిష్ట ఏర్పాట్లు మధ్య పరీక్ష ప్రశాంతంగాపూర్తి అయ్యిందన్నారు. పరీక్ష నిర్వహణకు తమవంతు సహకారం అందించిన జిల్లా కలెక్టర్ వారికి, జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి,జిల్లా రెవిన్యూ అధికారివారికి,డిఅర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ సి డి ఎస్ పిడి, జిల్లా విద్య శాఖాధికారి వారికి జిల్లా వయోజన విద్య శాఖ ఏలూరు తరుపున ప్రభాకరరావు ధన్యవాదాలు తెలిపారు.